క్లుప్తంగా

గోకివాడలో తాగునీటి పనులు



పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు

రాంబిల్లి: గోకివాడ శివారు మూలకొత్తూరు గ్రామంలో గురువారం జల్‌జీవన్‌మిషన్ పనులను సర్పంచ్ నీరుకొండ శారద సూర్యనారాయణ, ఎంపీటీసీ అల్లవరపు నాగేశ్వరరావు(బాబ్జి) ప్రారంభించారు. రూ 35 లక్షల వ్యయంతో ఈ పనులు నిర్వహించనున్నారు. ఈ పనులు పూర్తయితే గ్రామంలో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి తాగునీరును సరఫరా చేస్తామని సర్పంచ్ తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు ద్వారపురెడ్డి గోవిందరావు, నగిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

ఉద్దపాలెం ఇలవేల్పు కొత్తమ్మ తల్లి తరలింపు



రథంపై అమ్మవారిని తరలిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి):అచ్యుతాపురం మండలంలోని చిప్పాడ శివారు ఉద్దపాలెం గ్రామంలో కొలువైన కొత్తమ్మ తల్లి అమ్మవారిని సంప్రదాయ బద్దంగా పూడి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పక్కన గల వైఎస్సార్ నగర్(ఉద్దపాలెం)కు గురువారం తరలించారు. ఫార్మ్ ఏర్పాటులో భాగంగా ఉద్దపాలెం గ్రామాన్ని తరలించడంతో ఆయా గ్రామస్తులకు పూడి ఆర్‌అండ్ ఆర్ కాలనీలో ఇళ్లు ఇచ్చారు. దీంతో తమ ఇలవేల్పు అయిన అమ్మవారిని మేళ తాళాల మధ్య రథంపై వైఎస్సార్‌నగర్‌కు తరలించారు. కొత్తగా నిర్మించిన గుడిలో వచ్చే 6,7,8వ తేదీల్లో విగ్రహ ప్రతిష్ట చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ



విద్యార్థులకు కళ్లద్దాలు అందజేస్తున్న దృశ్యం

మునగపాక : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని గణపర్తి సర్పంచ్ చదరం నాయుడు అన్నారు. ప్రతి విద్యార్థి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గణపర్తిలో ఇటీవల నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య పరీక్షల్లో కొంతమందికి కళ్లద్దాలు అవసరంగా గుర్తించారు. వారికి గురువారం హైస్కూల్లో కళ్లద్దాలు అందజేశారు. చూచుకొండ పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్తేర్ రాణి, హెచ్‌ఎం జయలక్ష్మి, ఎంపీహెచ్‌ఈవో శ్రీనివాసరావు, ఆరోగ్య సహాయకులు అప్పలనాయుడు, ఎంఎల్‌హెచ్‌పీ సూర్యకళ, ఏఎన్‌ఎం కృష్ణవేణి, ఆశ కార్యకర్త లక్ష్మి పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

మునగపాక: మండల వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎంపీడీవో ఎం.మన్మథరావు ఒక ప్రకటనలో తెలిపారు. మునగపాక సచివాలయ పరిధిలో నాలుగు పోస్టులకు గాను ఎస్సీ జనరల్-1 అలాగే బీసీ మహిళ-3, వాడ్రాపల్లి సచివాలయంలో బీసీ జనరల్-1 వెరశి 5 పోస్టులకు దరఖాస్తులు అందజేయాల్సి ఉందన్నారు. 24, 25తేదీల్లోగా ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు 01-11-2023 నాటికి 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలన్నారు. 27వ తేదీన మండల పరిషత్ కార్యాలయం వద్ద దరఖాస్తుల పరిశీలన, ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. 29వ తేదీన ఎంపికై న అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

కంటి శస్త్ర చికిత్సలకు 22 మంది తరలింపు

అచ్యుతాపురం(అనకాపల్లి): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో భాగంగా మండల వ్యాప్తంగా కంటి సమస్యలున్న 22 మందిని గుర్తించారు. వీరిని శస్త్ర చికిత్సల నిమిత్తం శంకర్ కంటి ఆస్పత్రికి గురువారం అచ్యుతాపురం నుంచి ప్రత్యేకమైన బస్సులో తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ జెడ్పీటీసీ సర్మాల కుమార్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్ట పరిహారం దక్కింది



నా పేరు మళ్ల సన్యాసినాయుడు. నేను వరి పంట సాగు చేస్తూ ఉంటాను. సీజన్‌కు అనుగుణంగా ఉండేలా పంటల సాగుపై దృష్టి సారిస్తాను. ఆర్‌బీకేల పుణ్యమాని పంటల సాగులో మెలకువలు పాటిస్తాను. గతంలో ఇటువంటి సేవలు దక్కలేదు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారు. గతంలో సంభవించిన తుపాను కారణంగా నాకున్న 50 సెంట్లలో వరి పంట తీవ్రంగా దెబ్బతింది. దీంతో అధికారులు పంట నష్టం జరిగినట్టు గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు. దీంతో ప్రభుత్వం ద్వారా రూ.3వేల మేర పంట నష్టపరిహారం చేతికి అందింది. ఈ-పంట నమోదు చేసుకోవడం ద్వారా మేలు జరిగింది. ఈ పంట నమోదుకు ఆర్‌బీకేల ద్వారా అధికారులు సూచనలు చేస్తున్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పరిహారం అందడం సంతోషంగా ఉంది.

–మళ్ల సన్యాసినాయుడు, రైతు, వాడ్రాపల్లి

సాగు సూచనలతో మేలు



నా పేరు పెంటకోట శ్రీనివాసరావు, నేను మునగపాకలో కౌలుకు భూమి సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాను. ప్రభుత్వం ఆర్‌బీకేలను అందుబాటులోకి తీసుకువచ్చాక రైతులకు మెరుగైన సలహాలు అందిస్తున్నారు. ఏ సమయంలో విత్తనాలు జల్లాలి అలాగే ఎరువులు ఎంత మేర వేయాలి తదితర విషయాలను ఎప్పటికప్పుడు అధికారులు చెబుతున్నారు. పంట పొలాల వద్దకు నేరుగా అధికారులు వస్తున్నారు. పంటలకు తెగుళ్లు సోకితే వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు.

–పెంటకోట శ్రీనివాసరావు, కౌలురైతు, మునగపాక



పెట్టుబడికి భరోసా దక్కింది..



నా పేరు ఆడారి పోలయ్య, నేను మునగపాకలో వరి సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాను. గతంలో చెరకు సాగు చేసేవాడిని. ఏళ్ల తరబడి పంటకు తెగుళ్లు సోకుతుండడంతో వరిపై మక్కువ పెంచుకున్నాను. దీనికి తోడు ప్రభుత్వం ఏటా వ్యవసాయ పెట్టుబడులకు గాను రూ.13,500 అకౌంట్‌లో జమ చేస్తున్నారు. గతంలో పెట్టుబడులకు అప్పులు చేయాల్సి వచ్చేది. నేడు ఆర్‌బీకేలు అందుబాటులోకి వచ్చాక రైతు భరోసా పథకానికి అధికారుల ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగింది. నాలుగేళ్లుగా రైతు భరోసా అందుతూ వచ్చింది. ఆర్‌బీకేలు అందుబాటులోకి వచ్చాక రైతులకు పలు రూపాల్లో మేలు చేకూరుతుంది.

–ఆడారి పోలయ్య, రైతు, మునగపాక

ఆర్‌బీకే తోడుంటే.. వ్యవసాయం పండగే..

అన్నదాతలకు భరోసా | సాగుపై సలహాలు, సూచనలు | రాయితీపై వ్యవసాయ పరికరాలు | నాణ్యమైన విత్తనాలు, ఎరువులు

మునగపాక : రైతులకు, ప్రభుత్వానికి వారధిగా రైతు భరోసా కేంద్రాలు నిలుస్తున్నాయి. విత్తనం నుంచి వ్యవసాయ పరికరాల వరకూ, పెట్టుబడి సాయం నుంచి పంట నష్ట పరిహారం వరకూ రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారికి సేవలందించడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బీకే) స్థాపించారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందిస్తున్నారు. వ్యవసాయాధికారులు అన్నదాతలకు అందుబాటులో ఉంటూ సాగులో చేపట్టాల్సిన సూచనలు, సలహాలు అందజేస్తున్నారు. వ్యవసాయంలో మరింత విజ్ఞానాన్ని పెంచేందుకు రూ.2లక్షలతో పలు రకాల



ఈ -పంట నమోదు చేస్తున్న అధికారులు

సేవల నిర్వహణపై కూడా దృష్టి సారించారు. కంప్యూటర్, ఫర్నిచర్, టీవీ అలాగే వ్యవసాయానికి సంబంధించి పలు రకాల పుస్తకాలను కొనుగోలుకు కేటాయించారు. రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు, సస్య రక్షణ చర్యలు సూచించేందుకు వ్యవసాయ సహాయకులు, ఉద్యానవన శాఖ అధికారులను అందుబాటులో ఉంచారు. మండలంలో 21 సచివాలయాలు ఉండగా వాటి పరిధిలో ఇప్పటివరకు 5 రైతు భరోసా కేంద్రాలు రైతుల వినియోగంలోకి తీసుకువచ్చారు. ఒక్కో కేంద్రానికి రూ.22 లక్షల



అరబుపాలెం ఆర్‌బీకే ద్వారా ఎరువుల సరఫరా

నిధులు కేటాయిస్తున్నారు. మరో 5 కేంద్రాలు వివిధ దశల్లో నిర్మాణం జరుగుతున్నాయి.

రైతులకు అందించే సేవలు..

- రైతు భరోసా పథకంలో ఆర్థిక సాయం , పీఎం కిసాన్ , నాణ్యమైన విత్తనాలు, ఎరువుల పంపిణీ, పంట నమోదు, ఈకేవైసీ, ధ్రువీకరణ పత్రాల జారీ, విత్తన పరీక్షలు, మట్టి నమూనా పరీక్షలు, కస్టమ్ హైరింగ్ సెంటరు వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా సబ్సిడీపై యంత్రాలు పంపిణీ, పంట కోత ప్రయోగం , సున్నా వడ్డీ పంట రుణాలు , పొలంబడి, గ్రామీణ ఉత్పత్తి పథకం , రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత బీమా వంటి పథకాలు వర్తింపు వంటి సేవలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నాయి.

బహుళ ప్రయోజనకారి



రైతులకు బహుళ ప్రయోజకారులుగా ఉండేలా ఆర్‌బీకేలు అందుబాటులోకి తీసుకువస్తున్నాం. పంటల సాగు దగ్గర నుంచి పంట చేతికి అందివచ్చే వరకు రైతులకు సూచనలు,సలహాలు ఇస్తున్నాం.రైతులు వ్యవసాయ కార్యాలయాలకు రాకుండా స్థానికంగానే ఆర్‌బీకేలు ఉండేలా చూస్తున్నాం. రైతులకు సేవలందించడంతో పాటు విజ్ఞానాన్ని పెంచేందుకు ఈ కేంద్రాలు దోహదపడతాయి.

సీహెచ్.జ్యోత్స్నకుమారి, మండల వ్యవసాయాధికారి

ప్రధాన పంటలు-చెరకు, వరి, అపరాలు
మండలంలో సాగు విస్తీర్ణం 10854 ఎకరాలు
రైతుల సంఖ్య 12124
రైతు భరోసా ద్వారా లబ్ధి పొందిన రైతులు 10553
లబ్ధి పొందిన కౌలు రైతులు 144
ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధి రూ.4.40 కోట్లు
రైతు భరోసా కేంద్రాలు 5
నిర్మాణంలో ఉన్నవి 5
ఆర్‌బీకే సిబ్బంది సంఖ్య 11

మంచి చేసే ప్రభుత్వాన్ని ఆదరించండి

యలమంచిలి : రాష్ట్రంలో ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గురువారం యలమంచిలి మున్సిపాలిటీ కొక్కిరాపల్లి గ్రామంలో నిర్వహించారు. అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డు,పార్టీ జెండాను ఆయన పార్టీ శ్రేణులతో కలసి ఆవిష్కరించారు. గ్రామంలో మహిళలతో సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పేదల సమస్యలు నేరుగా తెలుసుకుని నవరత్నాలు పథకాల ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చారని తెలిపారు. సచివాలయం వ్యవస్థ ద్వారా అనేక ఉద్యోగాలు కల్పించారని, మహిళలకు రుణాలు అందించి ఉపాధి కలిగేలా చేశారని, వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేలా ప్రజలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొండలరావు, కౌన్సిలర్ గొర్లె వెంకట్, కొక్కిరాపల్లి మాజీ సర్పంచ్ నరసింగరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు బొడ్డేడ అప్పలనాయుడు, స్వామి పాల్గొన్నారు.



కొక్కిరాపల్లిలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు యర్రయ్యదొర

పేదల పెన్నిధి సీఎం జగన్



ఏటికొప్పాక సచివాలయం-2లో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బోదెపు గోవింద్



తిమ్మరాజుపేటలో పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు



గోవిందపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

యలమంచిలి : సంక్షేమ పథకాల రథసారధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు. ఏటికొప్పాక సచివాలయం పరిధిలో గురువారం వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణితో కలసి ప్రారంభించారు. గ్రామంలో సచివాలయం వద్ద ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలిపే డిస్‌ప్లే బోర్డును,వైయాస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, సేనాపతి రాము, అచ్చియ్యనాయుడు, వీసం వాసు పాల్గొన్నారు.

రాంబిల్లి: గోవిందపాలెంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ జి. శిరీష శ్రీనుబాబు మాట్లాడుతూ, జగనన్నతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ మాట్లాడుతూ, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ జగనన్న ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని కొనియాడారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమం కొత్త రేవుపోలవరం గ్రామంలో సందడిగా నిర్వహించారు. సంక్షేమ పథకాలు వివరాలతో ఫ్లెక్సీని ఆవిష్కరించారు. మత్స్యకార యువత చేపలరాజు,గోవిందు,అప్పలరాజు తదితరులు పార్టీ జెండా ఆవిష్కరించారు. జగన్‌మోహన్‌రెడ్డి గత ప్రభుత్వాలు మాదిరిగా మోసం చేయకుండా చెప్పిన మాట ప్రకారం మత్స్యకారులకు వేట నిషేధం సమయంలో సహాయం రూ.10 వేలు అర్హులందరికీ అందేలా చేశారని కొనియాడారు. ఎంపీడీవో రామచంద్రమూర్తి,వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లికార్జున, ఎరిపల్లి దేవుడు, మైలపల్లి లక్ష్మి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి మళ్లీ జగనే సీఎం కావాలి

మునగపాక:సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు తెలిపారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గురువారం వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ, మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు,సచివాలయాల మండల కన్వీనర్ గణేష్, కన్వీనర్లు కొండలరావు, మహేష్ పాల్గొన్నారు.తిమ్మరాజుపేటలో గురువారం మధ్యాహ్నం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన పథకాల ఫ్లెక్సీని అచ్చియ్యనాయుడు ఆవిష్కరించారు. మెయిన్‌రోడ్డులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ మంగలక్ష్మి కృష్ణారావు, ఉప సర్పంచ్ జగన్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రాము, మాజీ సర్పంచ్ జగన్నాథరావు, ఈవోఆర్డీ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఎంపీపీ నిధులతో తాగునీటి పనులు



బోరు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

మునగపాక: తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని చూచుకొండ పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి పెంటకోట హరేరామ తెలిపారు. చూచుకొండ సమీపంలో జగన్నాథపురం దరి ఎంపీపీ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి బోరు పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాగునీటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎంపీటీసీ కాండ్రేగుల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన

అచ్యుతాపురం(అనకాపల్లి): ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడంతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రిసోర్స్ పర్సన్ గోవిందరావు అన్నారు. మడుతూరులో ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీటీసీ జువ్వాల నాయుడు, సర్పంచ్ సంజీవి, 104 మెడికల్ ఆఫీసర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త పరీక్ష చేయించుకోవాలని సూచించారు. కార్యదర్శి ఈశ్వరరావు, వైఎస్సార్‌సీపీ యూత్ నాయకులు శ్రీనివాసరావు, వరలక్ష్మి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఏకాహం

ఎస్.రాయవరం:కార్తీక మాస ఏకాదశి పర్వదినాన్న పురస్కరించుకుని ఎస్.రాయవరం శ్రీ బుగ్రేశ్వర స్వామి ఆలయంలో ఏకాహం నిర్వహించారు. స్థానిక మహిళలు స్వామివారికి ఏకాదశ పూజలు నిర్వహించి ఏకాహం హరభజన కీర్తనలు ఆలపించారు. సాయంత్రం, ఆలయ ప్రాంగణంలో 1008 ప్రమిదలతో అఖండదీపారాధన చేసి ఆలయాన్ని దీపపు కాంతులతో నింపారు.

ఘనంగా వెంకన్న కల్యాణం

పాయకరావుపేట : మంగవరం గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రభోదిని ఏకాదశి సందర్భంగా స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ కర్తలు తమిడిశెట్టి బసవరాజు, అయ్యారావు ఆధ్వర్యంలో పండితులు ఈ కార్యక్రమం నిర్వహించారు. కోనే రంగయ్య, గూటూరు రామగోవిందు, దేవవరపు గోవిందరావు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా పథకాల లబ్ధి

అచ్యుతాపురం(అనకాపల్లి): సంక్షేమ పథకాల అమల్లో పార్టీలకతీతంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఈ రాష్ట్రానికి అవసరమని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు)అన్నారు. అచ్యుతాపురం మండలంలోని హరిపాలెం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనంతరం సంక్షేమ పథకాల బోర్డుని ఆవిష్కరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ఇప్పటికే ప్రజలకు చేరువైన ఈ ప్రభుత్వం, ఇప్పుడు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ద్వారా సీఎం జగన్ ఈ రాష్ట్ర ప్రజలకు అవసరమన్న సంగతిని వివరిస్తున్నామని తెలిపారు. కోఆప్షన్ జెడ్పీటీసీ సర్మాల కుమార్,మండల పార్టీ నాయకులు దేశంశెట్టి శంకర్‌రావు,కోన లచ్చన్నాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పిన్నమరాజు వాసు, ఎర్రవరం సర్పంచ్ గంగిరెడ్డి రాము, చోడపల్లి ఎంపీటీసీ లాలం శ్రీను, హరిపాలెం సర్పంచ్ లక్ష్మీ కాంతం, సూర్యనారాయణ, ఎంపీటీసీ శరగడం లక్ష్మీజ్యోతిర్మయి ప్రసాద్, అప్పలనాయుడు(అడ్వకేట్), కాండ్రేగుల రాము, అప్పారావు, నూకరాజు పాల్గొన్నారు.



హరిపాలెంలో సంక్షేమ పథకాల బోర్డుని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

సంక్షేమ ప్రదాతకు అండగా నిలవండి

కోటవురట్ల: ఇంటింటా అద్భుత సంక్షేమం అందాలంటే ఆంధ్రప్రదేశ్‌కి జగనే కావాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, వైస్ ఎంపీపీ ఆర్‌ఎస్ సీతారామరాజు అన్నారు. యండపల్లి గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం గురువారం నిర్వహించారు. సంక్షేమ ఫ్లెక్సీ, మా నమ్మకం నువ్వే జగన్ జెండాను ఆవిష్కరించారు. గ్రామ సచివాలయంలో సమావేశం నిర్వహించి గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఇంటింటికీ వెళ్లి వారికి అందిన సంక్షేమాన్ని మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రం ద్వారా వివరించారు. సీతారామరాజు మాట్లాడుతూ సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నాడు-నేడుతో చిన్నారులకు బంగారు భవితను ఇస్తున్నారన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో ఇంటికే వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, సర్పంచు జి.పావని, ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, ఈవోపీఆర్డీ భానోజీరావు, పార్టీ నాయకుడు రమణమూర్తి పాల్గొన్నారు.



యండపల్లిలో మా నమ్మకం నువ్వే జగన్ జెండాను ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపీపీ సీతారామరాజు

వైభవంగా ఏకాదశి పూజలు

రాంబిల్లి : పంచదార్ల పుణ్యక్షేత్రంతో పాటు దిమిలిలో చారిత్రక నగ్నేశ్వరస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత వల్లభ నారాయణస్వామి ఆలయాలు గురువారం భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు కార్తీక ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ధ్వజస్తంభాల వద్ద దీపారాధన చేశారు. ఆలయాల్లో ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. పంచదార్ల పుణ్యక్షేత్రంలో తొలుత భక్తులు పవిత్రమైన ఆకాశధార వద్ద పుణ్యస్నానాలు ఆచరించి రాధామాధవస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి, సహస్ర లింగేశ్వరస్వామి, ద్విముఖ కల్యాణ వినాయకుడిని దర్శించుకున్నారు.



దిమిలిలో నగ్నేశ్వరస్వామికి పూజలు

ఘనంగా మరిడిమాంబ ఉత్సవం

దిమిలిలో గురువారం మరిడిమాంబ అమ్మవారి పండగను భక్తులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ నెల 28 న నిర్వహించే దళ్లమాంబ జాతరలో భాగంగా మరిడిమాంబ పండగను జరుపుకొంటారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారు.



మరిడిమాంబ అమ్మవారు

మహాధర్నాను విజయవంతం చేయండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు

మునగపాక:కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 27,28 తేదీల్లో విజయవాడలో జరగనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మునగపాకలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన గురువారం ఆవిష్కరించారు.సీఐటీయూ నాయకులు బ్రహ్మాజీ,అంజలి, పద్మ, సరస్వతి, రాజేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

అచ్యుతాపురం(అనకాపల్లి): నవంబర్ 27,28 తేదీల్లో విజయవాడలో నిర్వహించనున్న కార్మిక,రైతు మహా ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం అచ్యుతాపురంలో స్థానిక కమ్యూనిస్టు నేతలు ఆవిష్కరించారు. కె.సోమునాయుడు, పరదేశినాయుడు, శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు

మునగపాక : తిమ్మరాజుపేటలో గురువారం భగవాన్ శ్రీ సత్యసాయిబాబా జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు భక్తులకు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఉదయం నగర సంకీర్తన అలాగే సుప్రభాతం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో మహా నారాయణ సేవ ఏర్పాటు చేశారు. పిల్లలతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నక్కపల్లి: భగవాన్ సత్యసాయి జయంతి వేడుకలో గురువారం వివిధ ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి, నక్కపల్లి వేంపాడులలో ఉన్న సత్యసాయి మందిరాల్లో సాయి హోమాలు, పూజలు నిర్వహించారు. ప్రత్యేక భజనలు నిర్వహించారు. సత్యసాయికీర్తనలు ఆలపిస్తూ నగర సంకీర్తన నిర్వహించారు.